సైబరాబాద్‌లో 570 ఫోన్ల రికవరీ

బాధితులకు అప్పగించిన పోలీసులు

సిటీబ్యూరో, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): చోరీకి గురైన, పోగొట్టుకున్న రూ.1.50 కోట్ల విలువ చేసే 570 సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు రికవరీ చేసి, సంబంధిత యజమానులకు అందజేశారు. శుక్రవారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ క్రైమ్ డీసీపీ కె.నర్సింహ కేసు వివరాలు వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది గడిచిన 8 నెలల్లో మొత్తం 2,696 సెల్‌ఫోన్లు రికవరీ చేశామన్నారు. అందులో గత మూడు నెలల్లో 1200 ఫోన్లు రికవరీ చేసినట్లు డీసీపీ వివరించారు. ఈ 1200 ఫోన్లలో రూ.1.50 కోట్ల విలువైన 570 సెల్‌ఫోన్లను గడిచిన 25 రోజుల్లోనే రికవరీ చేసినట్లు డీసీపీ వెల్లడించారు. గత మూడు నెలల్లో రికవరీ చేసిన 1200 సెల్‌ఫోన్లలో మాదాపూర్ సీసీఎస్ పోలీసులు 101ఫోన్లు, రాజేంద్రనగర్ సీసీఎస్ పోలీసులు 87ఫోన్లు, శంషాబాద్ సీసీఎస్ పోలీసులు 100ఫోన్లు, మేడ్చల్ సీసీఎస్ పోలీసులు 95ఫోన్లు, బాలానగర్ సీసీఎస్ పోలీసులు 97ఫోన్లు, 90 ఫోన్లు ఐటీ సెల్ పోలీసులు రికవరీ చేసినట్లు డీసీపీ వివరించారు. ఈ రోజుల్లో సెల్‌ఫోన్ అనేది నిత్య జీవితంలో భాగమైపోయిందని, సెల్‌ఫోన్ పోయిన వెంటనే యజమానులు నిర్లక్ష్యం చేయకుండా స్థానిక పోలీసులకు లేదా సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోయిన ఫోన్లు అసాంఘిక శక్తుల చేతికి దొరికితే దుర్వినియోగం అవడంతో పాటు ఇతర సమస్యలకు దారితీసే అవకాశాలు లేకపోలేదని డీసీపీ హెచ్చరించారు. పోయిన ఫోన్లను రికవరీ చేసి ఇచ్చినందుకు ఆ ఫోన్ల యజమానులు సైబరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్స్ ఏసీపీ కళింగరావు, సీసీఎస్ ఏసీపీ కె.శశాంక్‌రెడ్డి, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, బాలానగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్, సోషల్ మీడియా ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్ఐ శశిధర్, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ జెమ్స్ బాబు, సీసీఎస్ మాదాపూర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

చిక్కడపల్లి, ఆగస్టు 30: గురుకుల విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'గురుకులాలా.. మృత్యు వలయాల'.. అనే పేరుతో గురుకులాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భువనగిరి మధు అధ్యక్షత వహించిన ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు, నాయకులు మైస శ్రీనివాస్, టీపీటీఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, పీడీఎస్‌యూ మాజీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యను ప్రధాన అంశంగా తీసుకుని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గురుకుల పాఠశాలలు తీసుకొచ్చారని తెలిపారు. కానీ, ఈ ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా కాలయాపన చేస్తున్నదని, దీంతో విద్యార్థులు పుడ్ పాయిజన్, విషజ్వరాల బారిన పడి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం మరణాలపై విచారణ జరిపించకుండా, సమీక్షించుకోకుండా.. వసతులు కల్పించకుండా పాలన కొనసాగిస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిందని, అధికారంలోకి రాగానే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జ్వరాల బారిన పడ్డ విద్యార్థులకు వైద్య సేవలందించేందుకు కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా ఏర్పాటు చేయలేదని వివరించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు డి.ప్రణయ్, మందనీవన్, నరసింహారెడ్డి, మామిడాల మహేశ్, తీగల శ్యామ్, మాదారపు నాగరాజు, మామిడాల ప్రవీణ్, సందీప్, యశ్వంత్ మహేశ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

రూ.20 వేల కోసం దారుణం

కొట్టి చంపిన ముగ్గురు నిందితుల అరెస్టు

మేడ్చల్, ఆగస్టు 30: రూ. 20 వేల కోసం ఓ యువకుడిని ముగ్గురు కలిసి కొట్టి చంపారు. మేడ్చల్‌లో బుధవారం జరిగిన ఈ హత్య కేసులోని నిందితులను పోలీసులు పట్టుకుని, రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ శుక్రవారం వెల్లడించారు. ఏపీలోని అమలాపురానికి చెందిన కల్యాణ్ (26) గతంలో కేఎంపీ ఫుడ్స్ కంపెనీలో పని చేశాడు. ఆ సమయంలో అదే కంపెనీలో పనిచేసే గౌడవెల్లికి చెందిన శివకుమార్‌తో పరిచయం ఏర్పడింది. కొన్ని రోజుల తర్వాత ఇద్దరూ కంపెనీలో పని మానేశారు. గతంలో ఉన్న పరిచయంతో ఇద్దరు అప్పుడప్పుడు కలుస్తూ మద్యం తాగారు. ఈ క్రమంలోనే కల్యాణ్ ఓ రోజు శివకుమార్ ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో కల్యాణ్ ముందే శివకుమార్ టేబుల్ సొరుగులో రూ. 20 వేల నగదు దాచి పెట్టాడు. ఆ రోజు ఇద్దరు మద్యం తాగి, తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. మరుసటి శివకుమార్ డబ్బులు చూసుకోగా కనిపించలేదు. కల్యాణ్ తీసుకొని ఉంటాడని భావిస్తూ ఫోన్‌చేయగా.. డబ్బులు తీసుకున్నట్టు కల్యాణ్ ఒప్పుకొని త్వరలోనే ఇస్తానని మాటిచ్చాడు. ఎన్నిసార్లు అడిగినా కల్యాణ్ డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో విసిగిపోయిన శివకుమార్ జరిగిన విషయాన్ని తనకు సోదరుడైన మహేందర్, బావమరిది సాయికుమార్‌తో చెప్పాడు. ముగ్గురు కలిసి కల్యాణ్‌ను పట్టుకుని కొట్టాలని పథకం పన్నారు. కాగా, కల్యాణ్ ఈ నెల 28న శివకుమార్, సాయికుమార్‌కు మేడ్చల్‌లో భానుతేజ వైన్స్ వద్ద కనిపించాడు. డబ్బులు అడుగగా పట్టించుకోలేదు. శివకుమార్ వెంటనే తన సోదరుడైన మహేందర్‌కు ఫోన్‌చేసి.. కల్యాణ్‌ను డబ్బులు అడుగగా పట్టించుకోవడంలేదని చెప్పాడు. దీంతో మహేందర్ అతడిని తీసుకుని రావాలంటూ సూచించాడు. ఆ తర్వాత ముగ్గురు కలిసి గ్యాస్‌పైప్, వైర్ బండిల్‌తో దాడి చేశారు. కల్యాణ్ వారి దెబ్బలకు తాళలేక.. తాను ఉండే హాస్టల్ వద్దకు తీసుకెళ్లాలని, బైక్ అమ్మి రూ.20 వేలు చెల్లిస్తానని చెప్పాడు. దీంతో శివకుమార్, మహేందర్, సాయికుమార్ కలిసి కల్యాణ్‌ను వినాయక్‌నగర్‌లోని విఘ్నేశ్వర హాస్టల్ వద్దకు తీసుకెళ్లారు. అయితే, అక్కడికి వెళ్లిన తర్వాత డబ్బులు చెల్లించలేని పరిస్థితిని గుర్తించారు. ఇక ఎప్పటికీ డబ్బులు చెల్లించలేడని, అంతమొందించాలని భావించి, మరోసారి దాడిచేసి చంపేశారు. అనంతరం అక్కడి నుంచి బైక్‌పై పారిపోయారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను గౌడవెల్లి క్రాస్‌రోడ్డులో పట్టుకున్నారు. వారి నుంచి రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

వోకావుడ్ ఫామ్ హౌజ్ సీజ్

కీసర, ఆగస్టు 30: కీసర పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి శుక్రవారం వోకావుడ్ ఫామ్‌హౌజ్‌ను సీజ్ చేశారు. యాద్గార్‌పల్లిలోని వోకావుడ్ ఫామ్‌హౌజ్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో ఈ నెల 3న రాగిడి సందీప్‌రెడ్డి పడి చనిపోయాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు నేపథ్యంలో కీసర ఆర్డీవో ఉత్తర్వుల మేరకు కీసర మండల తహసీల్దార్ అశోక్‌కుమార్, కీసర ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై వెంకటేశ్ కలిసి ఆ ఫామ్‌హౌజ్‌ను సీజ్ చేశారు.

తండ్రి హత్య కేసులో.. ముగ్గురు పిల్లలకు యావజ్జీవ శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 30(నమస్తే తెలంగాణ): కంటికి రెప్పలా కాపాడి పెంచి పోషించిన తండ్రిపై కిరాతకంగా దాడిచేసి హత్య చేసిన కన్నకొడుకు, ఇద్దరు కూతుళ్లకు యావజ్జీవ కారాగార జైలు శిక్ష, రూ. ఐదువేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా 8వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.సతీష్‌కుమార్ తీర్పునిచ్చారు. అదనపు పీపీ మోతే గంగారెడ్డి కథనం ప్రకారం.. బాలాపూర్ మండలం జిల్లెలగూడకు చెందిన మేడిపల్లి కృష్ణ (58)కు ఐదుగురు కూతుళ్లు, కుమారులున్నారు. ఇద్దరు కూతుళ్లకు వివాహం చేశాడు. వాటర్ వర్క్స్‌లో పనిచేసిన కృష్ణ పదవీ విరమణ చేయగా.. వచ్చిన డబ్బులు ఇవ్వాలని కొడుకు తరుణ్ (24), కూతుళ్లు అంజలి(25), ప్రియాంక(19) తండ్రితో గొడవపడ్డారు. తరుణ్ ఐరన్ రాడ్‌తో దాడి చేయగా.. తండ్రి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి సోదరుడు మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

పెండ్లి ఇష్టం లేక వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, ఆగస్టు 30: పెండ్లి ఇష్టం లేక ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్‌లోని ఎల్ఎన్‌నగర్ ప్రాంతానికి చెందిన కేవీ. నర్సింహామూర్తి (38) నాచారంలోని కేఆర్‌పీ పవర్ ప్లాంట్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. కుటుంబసభ్యులు అతడికి పెండ్లి సంబంధాలు చూస్తున్నారు. 10 రోజుల కిందట ఓ యువతితో అతడికి పెండ్లి నిశ్చితార్థం జరిగింది. పెండ్లి ఇష్టం లేకపోవడంతో అతడు ఘట్‌కేసర్ – చర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పెండ్లి ఇష్టం లేకపోవడం వల్లే అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TRAINING

★ Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044. NT-332526

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

OLD AGE HOME

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

PLOT FOR SALE

★ షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★ Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

★ DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

★ రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని మస్కతి వెనుక 189 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సాగర్ హైవే నుండి జస్ట్ 1 కిలోమీటర్. Ph: 9703084403. NT-331731

★ ఘటకేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

★ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేకి ఆనుకొని ఫోర్త్ సిటీకి అతి చేరువలో, ఫార్మాసిటీ దగ్గర, మైసిగండి టెంపుల్ వెనకాల DTCP అప్రూవల్ లేఅవుట్‌లో గజం: 11,000/-లకే ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814. NT-332577

★ 800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★ విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

★ 4th సిటీ (ఫ్యూచర్ సిటీ)గా అభివృద్ధి చెందు శ్రీశైలం హైవేలో, మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూర్ మీర్‌ఖాన్‌పేటలో అతి తక్కువ ధరలో ప్లాట్లు కలవు. Cont: 8008091512. NT-332641

★ ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566. NT-336711

HMDA PLOTS

★ ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

LAND FOR SALE

★ Land For Sale: Acres 8-00 Gts., Near Ramky & Signature Villas, Near Tukkuguda, One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Ph: 9618537642. NT-331672

FLAT FOR SALE

★ Jeedimetla, TSIIC Colony, Shapur Rd. New 2&3 BHK, 1000-1550 Sft. @ 5,500/- per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-331735

FARM HOUSE FOR SALE

★ DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

WANTED

★ అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ RTC 'X' రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో వంటమాస్టర్‌గా, స్వీపర్‌గా స్త్రీలు /పురుషులు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9292101119. NT-331676

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★ I, BITLA MURALI KRISHNA RAJU, S/o. Shankaraiah, R/o. H.No. 6-3-272/4, Erramanzil, Near GVK Mall, Hyderabad-500 082, TS. As per My all Education Certificates My Name wrongly mentioned as B MURALA KRISHNA RAJU. My correct Name was BITLA MURALI KRISHNA RAJU for all Record purpose. NT-31252

★ I, KRISHNAN CHANDRASEKHARAN UNNI, R/o. MHB/C-1203, My Home Bhooja, Madhapur, Serilingampally, R.R. District-500 081 have Changed My Minor Son Name from AAYUSH to AAYUSH KRISHNAN UNNI for all purposes. NT-11811

CHANGE OF NAME

★ I, SUBBADARSHANAM RACHAGOLLA, S/o. R.Penchalaiah, R/o. P.No. 65, F.No. 507, 5th Flr., 7th Phase, KPHB Clny., Kukatpally, Hyd., TG-500 072. Changed My Minor Daughter's Name from KRITE CHANDANA RACHAGOLLA to RACHAGOLLA KRITI SHREE. NT-331737

★ I, ANIRUDHA BODHANKAR alias ANIRUDHA UDAYKUMAR BODHANKAR, S/o. Udaykumar Bodhankar, R/o. F1701, Aparna Serene Park, Masjid Banda, Kondapur, KV Rangareddy, Telangana-500 084. Changed My Name to ANIRUDHA UDAYKUMAR BODHANKAR. NT-333106

LOST

★ I, KONGANDA SRISAILAM, S/o. K.Komaraiah, R/o. H.No. 5-101/105 (Old H.No. 5-105), Balaji Nagar Colony, Puppalaguda Village, Manikonda Municipal, Gandipet, Rangareddy Dist., Telangana. Lost My Link Document of bearing Sale Deed Document No. 1277/2002 while shifting house. If anyone found, please Contact: 9160503900. NT-331756

★ I, SITA MAHALAKSHMI KOLANUVADA, P.No. 463, Gokul Plots, Hafeezpet, Serilingampally, Hyd-85. Lost My Passports (B0941324) (E3708229) while shifting house. 8074475818. NT-331736

★ I, SRIVALLY YALAMANCHILI, W/o. Sunil Kumar Yalamanchili, R/o. Flat No. 303, Meghana Residency, Balaji Nagar, Miyapur, Hyd-500 049. I have Changed My Name to SRIVALLY GORANTLA for all future purposes vide Affidavit No. U737568, Dated 29/Aug/2024. NT-334705

★ I, GHULAM BASITH, S/o. Late Ghulam Jeelani, Aged 58 yrs., H.No. 18-12-418/D/83, D Block, Hafez Baba Nagar, Bandlaguda, Hyd., TS-500 005, Lost My Original Sale Deed Doc.No. 3165/1997, Registered at RR Dist. This Document was misplaced while I was proceeding from Hafezbaba Nagar to Santhoshnagar, Hyd. on 10-08-2024. It was not traced out in spite of My best efforts put in, I have not executed any Sale Deed, Gift Deed or Mortgage Deed for the above mentioned property to any third party. Finder may Ph: 9885666803. NT-333105

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

మరిన్ని వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కారు బీభత్సం.. ఇద్దరు విద్యార్థులకు గాయాలు

చిక్కడపల్లి, ఆగస్టు 30: బాగ్‌లింగంపల్లిలో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. ఎంఐజీ పార్క్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన మారుతి ఆల్టో కారు పుట్‌పాత్‌పై నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరు విద్యార్థినులను ఢీ కొట్టింది. ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే వేగంతో దూసుకెళ్లిన ఆల్టో కారు.. పార్కింగ్ చేసి ఉన్న మరో కారును వెనకాల నుంచి ఢీ కొట్టడంతో ఆ కారు కూడా దెబ్బతిన్నది. గాయపడిన విద్యార్థుల్లో అంబేద్కర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సౌమ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో విద్యార్థిని నాగలక్ష్మి కాలు విరిగింది. వీరిద్దరిని చికిత్స నిమిత్తం శ్రీకార్ ఆస్పత్రికి తరలించారు. ఇందులో సౌమ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కారులో నాలుగురు యువకులు ఉండగా.. అందులో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఎంఐజీ పార్క్ వద్ద పోకిరీలు గంజాయి తీసుకుంటూ, సిగరెట్లు తాగుతూ.. యువతులు, మహిళలను ఇబ్బంది పెడుతుంటారని స్థానిక ప్రజలు చెప్పారు. పోకిరీల బెడద లేకుండా చూడాలని అక్కడి ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

బాలిక మృతదేహానికి పోస్టుమార్టం

మైలార్‌దేవపల్లి, ఆగస్టు 30: ఈ నెల 18న ఆత్మహత్య చేసుకున్న బాలిక మృతదేహానికి మైలార్‌దేవపల్లి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసుల కథనం ప్రకారం.. చేగూరు గ్రామానికి చెందిన ఓ కుటుంబం మైలార్‌దేవపల్లి డివిజన్‌లోని దుర్గానగర్‌లో ఉంటున్నది. ఈ కుటుంబంలో బాలిక (17) ఉన్నది. ఈ నెల 18న ఆ బాలిక దుర్గానగర్‌లోని ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. బాలిక తండ్రి మృతదేహాన్ని సొంతూరైన చేగూరుకు తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించాడు. కారణాలు తెలుసుకునేందుకు బాలిక దండ్రి ఆమె చదువుకునే కళాశాలకు వెళ్లి ఆరా తీశాడు. బాలిక స్నేహితురాళ్లతో కూడా మాట్లాడాడు. బాలిక ఫోన్‌ను పరిశీలించాలంటూ కొంత మంది సూచించారు. దీంతో ఆమె సెల్‌ఫోన్‌ను చూడగా.. ఓ గుర్తు తెలియని వ్యక్తితో చేసిన చాటింగ్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే తన కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ మైలార్‌దేవపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు బాలిక మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు.. గ్రామ సర్పంచ్, తహసీల్దార్ సమక్షంలో పోస్టుమార్టం చేయించారు. అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నామని, మృతికి గల కారణాలు ఛేదిస్తామని పోలీసులు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి.. జీవిత ఖైదు

బాధితురాలికి ర